01ATP09F_01ATP09F.qxd 09-06-2024 PM 11:22 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 10 జూన్ 2024 పేజీలు : 04

# జెవిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా టిడిపి విజయోత్సవం

**- వేలాది మంది కార్యకర్తల హాజరు**



ప్రసంగిస్తున్న మాజీ చైర్మన్ అనిల్‌కుమార్



కేక్ కటింగ్‌లో జెవిఎస్, ఎమ్మెల్యే కార్యదర్శులు

**హిందూపురం, జూన్ 8 ప్రభాతవార్త**

హిందూపురం ఎమ్మెల్యేగా నందమూరి బాలకృష్ణ హ్యాట్రిక్ విజయం సాధించడం పట్ల టిడిపి సీనియర్ నేత జెఇ వెంకటస్వామి నేతృత్వంలో ఆదివారం జరిగిన విజయోత్సవ సభకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చారు. జెవిఎస్ తనయులైన మున్సిపల్ మాజీ చైర్మన్ జెవి అనిల్‌కుమార్, యువనేత జెవి వేణుగోపాల్ నిర్వహణలో సాగిన వేడుకలు జై బాలయ్య నినాదాలతో హోరెత్తాయి.

ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు హాజరు కాగా హిందూపురం టౌన్, రూరల్, లేపాక్షి, చిలమత్తూరు మండలాలకు చెందిన ఆ పార్టీ శ్రేణులు భారీగా హాజరయ్యారు. స్థానిక జెవిఎస్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఏపిలో అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడారని హర్షం వ్యక్తం చేశారు. హిందూపురం ఎప్పటికీ టిడిపికి కంచుకోటేనని మరొకసారి బాలయ్య హ్యాట్రిక్ గెలుపుతో అది స్పష్టమైందన్నారు. ప్రజలు అందించిన ఈ అఖండ విజయాన్ని ఎంతో బాధ్యతగా తీసుకుని ప్రతి నాయకుడు, కార్యకర్తల జనం కోసం పనిచేసే వారికి మేలు చేయాలని ఆకాంక్షించారు.

టిడిపి నేతృత్వంలోని బిజెపి, జనసేన కూటమి చెందిన ప్రతి ఒక్కరికి ఈ గెలుపు ఘనత దక్కుతుందన్నారు. మరికొందరు నాయకులు మాట్లాడుతూ ఐదేళ్లుగా పార్టీ కార్యకర్తలు ఆర్థికంగా, అన్ని రకాలుగా డెబ్బతిన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావునా ప్రభుత్వానికి చెందిన ప్రతి అభివృద్ధి పనుల్లో టిడిపి కార్యకర్తలకు ప్రాధాన్యత పార్టీకి మనుగడ వుంటుందన్నారు. ముఖ్యంగా ఎఫ్‌పి షాపులు, మిడ్‌డే మీల్స్ ఏజెన్సీలు తదితర వాటిని పార్టీ కార్యకర్తలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా చిలమత్తూరు మండలంలో వైసిపి నాయకుల దౌర్జన్యాలకు అంతేలేదని, వారిపై కేసులు పెట్టి కఠినంగా శిక్షించాల్సిన అవసరం వుందని ఎంత మాత్రం క్షమించరాదని ఆవేశంగా పేర్కొన్నారు. అనంతరం భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జెఈ వెంకటస్వామిని పూలమాలలు, కిరీటంతో ఎమ్మెల్యే కార్యదర్శులు ఘనంగా సత్కరించి అభినందించారు.

ఈ సమావేశంలో ఎంఎల్‌ఏ పిఏ బాలాజీ, సీనియర్ నాయకులు నెట్టప్ప, దేమకేతేపల్లి అంజనప్ప, పార్టీ జిల్లా అధ్యక్షులు అంజనప్ప, పట్టణ అధ్యక్షులు డిఇ రమేష్, మండలాల కన్వీనర్లు అశ్వర్థరెడ్డి, జయప్ప, రంగారెడ్డి, నాయకులు కొడికొండ బాలాజీ, గ్రీన్‌పార్క్ నాగరాజు, సెల్ రాష్ట్ర కార్యదర్శి బేవనహళ్లి ఆనంద్, భాస్కర్, మంగేష్, పామిశెట్టి శేఖర్, మంచాల మారుతి, ఎసి నాగరాజు, కౌన్సిలర్ రాఘవేంద్ర, ప్రియా గంగాధర్, అరుణాచల్‌రెడ్డి, ఎస్ఎస్ అమర్నాథ్, జనసేన ఆకుల ఉమేష్, తదితరులు పాల్గొన్నారు. తదుపరి పెద్దఎత్తున విందు భోజనాలు ఏర్పాటు చేశారు.












# గ్రామాల్లో ఘర్షణల జోలికి వెళ్లవద్దు

**- ప్రశాంత వాతావరణంలో ఉందాం**

**- పార్టీ శ్రేణులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ పిలుపు**



రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యాలు

**అనంతపురం, జూన్ 9 ప్రభాతవార్త బ్యూరో**

గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఎవరూ విజయోత్సాహంలో ఘర్షణల జోలికి వెళ్లవద్దని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు.

ఎన్నికల ఫలితాలు వెలువడి దాదాపు వారం రోజులు కావస్తున్న పరిటాల ఇంటి వద్ద సందడి మాత్రం ఏ మాత్రం తగ్గడం లేదు. ఓవైపు వెంకటాపురం, మరోవైపు అనంతపురం క్యాంపు కార్యాలయం వద్ద జనసంద్రం కొనసాగుతోంది. నియోజకవర్గంలోని అన్ని మండలాలు నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. రామగిరి సర్కిల్ పోలీసు అధికారులతోపాటు నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులు, జిల్లా వ్యాప్తంగా ఉన్న అభిమానులు, కార్యకర్తలు కూడా పరిటాల ఇంటి వద్దకు తరలిరావడంతో అక్కడ ఒక సందడి వాతావరణం నెలకొంది. మరోవైపు ఇతర జిల్లాల నుంచి కూడా నాయకులు, కార్యకర్తలు రావడంతో పరిటాల ఇంటి వద్ద కోలాహలం నెలకొంది. ప్రతి ఒక్కరూ శాలువాలు, పూలహారాలతో పరిటాల సునీతతోపాటు ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌ను సన్మానిస్తూ తన అభిమానాన్ని చాటుకుంటున్నారు. తమకు శుభాకాంక్షలు తెలిపేందుకు తరలివచ్చిన ప్రతి ఒక్కరిని పరిటాల సునీత, శ్రీరామ్ ఇద్దరూ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల విజయోత్సాహంలో పార్టీ శ్రేణులంతా ఉండటం సంతోషంగా ఉందన్నారు. అయితే ఎవరూ గ్రామాల్లో ఘర్షణల జోలికి వెళ్లవద్దన్నారు. ఘోర పరాభవంలో ఉన్న వైసీపీ శ్రేణులు కవ్వింపు చర్యలకు దిగవచ్చుని, కానీ మీరు మాత్రం సంయమనంతో ఉండాలని వారు సూచించారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఉండాలన్నదే



పార్టీ సిద్ధాంతం, మా లక్ష్యం కూడా అని వారు స్పష్టం చేశారు. మరోవైపు గ్రామాల్లో ఎలాంటి కార్యక్రమాలు చేయాలన్నది మనము ముందస్తుగానే ఒక ప్రణాళికతో ఉండాలని గ్రామాల్లోని ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

# లక్ష్మీనరసింహస్వామిను దర్శించుకున్న కలెక్టర్

**- సత్కరించి తీర్థ ప్రసాదాలను అందించిన ఆలయ ఈఓ, అర్చకులు**



పెన్నహోబిళంలోని లక్ష్మీనరసింహస్వామివారి ఆలయానికి సతీసమేతంగా వచ్చిన జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్



శ్రీవారి దర్శనం అనంతరం కలెక్టర్ వి.వినోద్‌కుమార్ దంపతులను శఠగోపంతో ఆశీర్వదిస్తున్న అర్చకుడు

**ఉరవకొండ, జూన్ 9 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో కొలువైన లక్ష్మీనరసింహస్వామి వారిని జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్ దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతోపాటు ఆదివారం ఉదయం కలెక్టర్ ఆలయానికి చేరుకోగానే ఆలయ అర్చకులు ఆలయ మర్యాదల ప్రకారం మేళతాళాలతో స్వాగతం పలికారు. కలెక్టర్ కుటుంబం ప్రధానాలయంలో లక్ష్మీనరసింహస్వామిను దర్శించుకోగా అర్చకులు ఆయనకు ఆలయ ప్రశస్త్యాన్ని తెలియజేశారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ కలెక్టర్‌ను సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ఉరవకొండ యుపీఎస్ సీఐ సురేష్‌బాబు, ఎస్ఐ రాఘవేంద్రప్ప సిబ్బందితో బందోబస్తు నిర్వహించగా రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**- ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**



ఎమ్మెల్యేకు పూల బొకేను అందజేస్తున్న డిఎం మైనుద్దీన్

**కదిరి, జూన్ 9 ప్రభాతవార్త**

ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని కదిరి ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్ పేర్కొ న్నారు. ఆదివారం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసా ద్‌కు స్థానిక ఆర్టిసి డిపో మేనేజర్ మైనుద్దీన్ అసిస్టెంట్ మేనేజర్లు మోకా హరిమోహన్, హరితలు ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు. కదిరి ఎమ్మెల్యేగా ఎంపికైనందుకు అభినం దనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ..స్థానిక డిపోకు రావాల్సిన నూతన బస్సు సర్వీసులను, రూట్లను డిపో మేనేజర్‌కు అడిగి తెలుసుకున్నారు. డిపో అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని వారికి భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోషి యేషన్ నాయకులు రమణ, రామకృష్ణ, బైరిశెట్టి, అశ్వర్థమయ్య, నారాయ ణస్వామి, రామచంద్ర, బాబుఖాన్‌లు పాల్గొన్నారు.

# బాలవికాస్ విద్యార్థులచే నృత్య రూపకం



నృత్యరూపకంలోని సన్నివేశం

**పుట్టపర్తి రూరల్ జూన్ 09 ప్రభాతవార్త**

పుట్టపర్తి పర్తియాత్రలో భాగంగా పుట్టపర్తి ప్రశాంతినిలయానికి విచ్చేసిన అనంతరపురం భక్తుల పవిత్ర పర్తియాత్ర ముగింపు కార్యక్రమాలు ప్రశాంతినిలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా నాటికి నృత్యరూపకాన్ని ప్రదర్శించారు. ఈ నాటికలో ప్రజల జీవితాలను సాయి యువత ఎలా మార్చిందో చిత్రీకరిస్తూ ప్రదర్శించారు. అనంతపురం జిల్లాకు చెందిన బాలవికాస్ విద్యార్థుల సత్యసాయి చూపిన నవ విధభక్తి మార్గాలలో యువత ఎలా పయనించాలో ఈ అద్భుతమైన నృత్యరూపకం ద్వారా ప్రదర్శించారు. ఈ నృత్య రూపకం భక్తులను ఎంతగానో అకట్టుకొంది. అనంరం సాయి భక్తి గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వర్గాలు విద్యార్థులకు నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది అనంతపురం జిల్లా భక్తులతో పాటు బాలవికాస్ చిన్నారు, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

# రామోజీరావుకు ఘన నివాళులు



రామోజీరావు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**అనంతపురం, జూన్ 9 ప్రభాతవార్త బ్యూరో**

అక్షరయోధుడు, ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మరణం పత్రికలోకానికి తీరని లోటు అని మీడియాలో విప్లవాత్మక మార్పులకు ఆద్యుడైన సిహెచ్.రామోజీరావు స్థానాన్ని ఎవరూ పూడ్చలేరని ఏపియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ కొనియాడారు. అనంతపురంలోని ప్రెస్ క్లబ్‌లో ఇవాళ ఏపియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఈనాడు సంస్థల చైర్మన్ రామోజీరావు సంతాప సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా పయ్యావుల ప్రవీణ్ మాట్లాడుతూ.. ఈనాడు, మార్గదర్శి, ప్రియా, మయూరి వంటి ఎన్నో సంస్థలు స్థాపించి లక్షల మంది జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు అని కొనియాడారు. దేశంలో అరుదైన వ్యక్తులలో రామోజీరావు ఒకరని ఆయన స్థాపించిన సంస్థలలో నెలకొల్పిన క్రమశిక్షణ, ఆయన అదర్శాలు కొనసాగుతాయని చెప్పారు. తెలుగు పత్రిక మీడియా రంగం సినీ రంగంలో ఆయన చూపిన మార్గం అనసూయమని కొనియాడారు.

జిల్లా కార్యదర్శి షేక్ మహ్మద్ ఆయుష్‌తోపాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జయరాం, ఐజేఐ సభ్యులు ప్రభాకర్‌నాయుడు, ఫోటో గ్రాఫర్స్ అసోషియేషన్‌రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా అధ్యక్షులు డానియల్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర ఉపాధ్యక్షులు మహ్మద్ రసూల్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు జగదీష్, యూనియన్ ట్రెజరర్ చౌడప్ప, చలపతి, మల్లేష్, జిల్లాలోని పలువురు సీనియర్ జర్నలిస్టులు, ఈనాడు యూనిట్ మేనేజర్ శ్రీనివాసులు, ఈనాడు ఈటీవీ స్టాఫ్ రిపోర్టర్లు లక్ష్మీప్రసాద్ అంజినప్ప సీనియర్ జర్నలిస్టులు మహేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈనాడుతో, రామోజీరావుతో ఉన్న అనుబంధాన్ని జర్నలిస్టులు నెమరు వేసుకున్నారు. ఆయన చూపిన మార్గదర్శకంలో తమ జీవితాలు ఏ విధంగా బాగుపడ్డాయో కొనియాడారు. రామోజీరావు మరణం లేదని, శాశ్వతంగా ఆయన జనంలో ఉంటారని తెలిపారు. అంతకు ముందు రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఆయన ఆత్మశాంతి కోసం మౌనం పాటించారు.

పవన్ కళ్యాణ్ గెలుపు చారిత్రాత్మకం
ఘనంగా ఎస్టీయూ ఆవిర్భావ వేడుకలు
పరిటాల సునీత ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు
4 ➤

02ATP09_02ATP09.qxd 09-06-2024 PM 11:23 Page 1



## అక్షర మోధుడు చెరుకూరి రామోజిరావు

- గోరంట్లలో జర్నలిస్టుల ఘన నివాళులు



రామోజిరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు,

**గోరంట్ల జూన్ 09 ప్రభాతవార్త**

అక్షర మోధుడు ఈనాడు పత్రిక వ్యవస్థాపకులు రామోజి ఫిలిం సిటీ సృష్టికర్త తెలుగుజాతి మరువలేని మహనీయుడు రామోజిరావు మృతి పట్ల శ్రీసత్యసాయి జిల్లాలోని గోరంట్ల పట్టణంలోని గాంధీ విగ్రహం ఎదుట జర్నలిస్టుల ఘన నివాళులర్పించారు.జర్నలిజంలో ఉన్నత స్థాయి విలువల కోసం జీవితాంతం తపించిన వ్యక్తి రామోజిరావు అని దినపత్రికలలో దేశంలోనే వినూత్న మర్పులకు నాంది పలికిన వ్యక్తి అన్నారు.అసాధ్యం అనిపించే రామోజి ఫిలిం సిటీ సృష్టించడం చక్కటి సామజిక సందేశాలతో అనేక చిత్రాలను నిర్మించిన సినీ ప్రేమికుడు ఆయన అన్నారు.జర్నలిజంలో తెలుగు భాషకు పెద్దపీట వేసి ఆయన చేసిన కృషి తెలుగు అభిమానులు ఎప్పటికీ మరువలేరన్నారు.రామోజిరావు మృతి చెందడం పట్ల ఆయన చిత్రపటానికి నివాళులర్పించి పట్టణంలో ర్యాలీగా వెళ్లారు.రామోజిరావు అమర్‌రహే అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల అశ్వర్థ నారాయణ,ప్రసాద్,మేదర వెంకటేష్,మస్తాన్ ఖాన్,గంగాధర్,నరసారెడ్డి, సురేంద్ర,లక్ష్మినారాయణ,కిష్టప్ప,శంకర్,అంబే వెంకటేష్,నందిని, ఫక్రుద్దిన్, షానవాజ్, నరసింహులు,జనసేన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కెంకెరలో టిడిపి విజయోత్సవ ర్యాలీ

**అమరాపురం, జూన్ 9 ప్రభాతవార్త**

మండలంలోని కెంకెర గ్రామంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశంపార్టీ విజయోత్సవ ర్యాలీని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, మండల కన్వీనర్ గణేష్, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, ఎస్‌సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్, మంజునాథ్, గురుసిద్ధప్ప, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా గ్రామంలో చంద్రబాబు చిత్రపటాన్ని ఊరేగింపు నిర్వహించారు. అదేవిధంగా డిజె కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించారు. స్థానిక నాయకులు నింగేగౌడ్, గోవర్ధన్, బసవరాజు, గిరీష్, మంజునాథ్, చంద్రప్ప, తిప్పేస్వామి, శివన్న, తదితరులతో పాటు పంచాయతీలోని నాయకులు పాల్గొన్నారు.

## రామోజీరావు మృతి తెలుగు జాతికి తీరని లోటు.... ఏపియూడబ్ల్యుజే



రాయదుర్గంలో చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున పాత్రికేయులు

**రాయదుర్గం, జూన్ 09 ప్రభాతవార్త:**

మార్గదర్శి, ఈనాడు పత్రిక సంస్థ చైర్మెన్, రామోజీ గ్రూపు సంస్థల అధినేత, పద్మవిభీషణ్ చెరుకూరి రామోజీరావు మృతి తెలుగు జాతికి తీరని లోటని, ఎపిడాబ్ల్యుజే యూనియన్ నియోజకవర్గం అధ్యక్షులు కమలాక్షుడు పేర్కొన్నారు. ఆదివారం అర్‌అండ్‌బి ఆతిథి గృహంలో రామోజీరావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కమలాక్షుడు మాట్లాడుతూ రామోజీరావు జర్నలిజం సంస్థలు స్థాపించి వేలాదిమందికి ఉపాధి కల్పించి, ఇతర వ్యాపార సంస్థలు సినీ పరిశ్రమ మార్గదర్శి, ఈనాడు, ఈటివిలలో ఉపాధి కల్పించడం ఆయనకు ఆయనే సాటి అన్నారు. నీతి, నిజాయితీ కలుపుకొని రాష్ట్ర ప్రజల కోసం ఎంతో కృషిచేసి, ఎన్నో కష్టాలను ఎదురింటిన మహానుభావుడు అని తెలిపారు. ఓ మంచి వ్యక్తిని పత్రికారంగం, సినీ రంగం కోల్పోవడం భాధాకరమని. శనివారం రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నేడు ఆయన అనారోగ్యంతో మృతి చెందడం, మనం దరికి తీరని లోటన్నారు. ఆయన ఆశయ సాధనాల కోసం పాత్రికేయులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ప్రముఖ కాలమిస్ట్ సామాజిక కార్యకర్త రామోజీరావు ఎందరికో ఆదర్శమైందని, దేశ స్థాయిలో రామోజీ ఫిలిం సిటి అందరికి ఆదర్శమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపియూడబ్లుజే కార్యదర్శి గురురాఘవేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షులు రుద్రముని, ఆర్గనైజింగ్ కార్యదర్శి కాజా, ప్రచార కార్యదర్శి ఆవుల మనోహర్, విలేఖర్లు రామంజప్ప, వెంకటేశులు, శోభన్ బాబు, శివకుమార్, రామాంజినేయులు, వీరన్న, రఘు, షఫీ, శివప్రసాద్, ఎర్రస్వామి, సురేష్‌బాబు, ఏపీ ఎన్జీఓ తాలుకా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జనవిజ్ఞన వేదిక ప్రతినిధి సత్యనారాయణ పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన బండి



వధూవరులను ఆశీర్వదిస్తున్న బండి క్రిష్టప్ప....

**డి.హీరేహాళ్, జూన్ 09 ప్రభాతవార్త:**

మీ పవిత్ర బంధం ఎందరికో ఆదర్శం, పెళ్లి నూరేళ్ల పంటఅని మాగల్య బంధంతో ఒక్కటైన మీ పవిత్ర బంధం కావాలి ఎందరికో ఆదర్శం అని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప నూతనదంపతులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన ఆ సేవా సమితి ఉపాధ్యక్షుడు మలకన్న, ఇతర సభ్యులతో కలిసి రాయదుర్గం పట్టణంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.పట్టణంలోని నేషనల్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన గారింటి వారి పెళ్లిన్ల పిలుపు మేరకు పెళ్లి వేడుకల్లో పాల్గొని వధూవరులు భవ్యశ్రీ, భరణిలను ఆశీర్వదించారు. అనంతరం బురుగు హుండేగర్ వారి వివాహ ఆహ్వానం మేరకు పట్టణంలోని సైంటిఫాల్స్ ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న షాది ఖానాలో జరిగిన వివాహంలో పాల్గొని నూతన వధూవరులు బి.హెచ్.ఇజాజ్, ఎస్ హసీనా కౌసర్‌లను ఆశీర్వదించారు.

### డయగ్నస్టిక్ కేంద్రం ప్రారంబోత్సవం.....



డయగ్నస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన బండి

అనంతరం పట్టణంలో బళ్లారి రోడ్డులో మధు కుటుంబసభ్యులతో కలిసి లక్ష్మీ డయగ్నస్టిక్ కేంద్రమును ప్రారంభించారు. వాల్మీకి సంఘం అధ్యక్షులు ఈ ప్రారంభోత్సవ పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు ఈ కేంద్రం ద్వారా ఉత్తమమైన సేవలు అందించాలని ఆయన తెలిపారు. ఆయన వెంట వాల్మీకి సంక్షేమ సేవా సమితి ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, సభ్యులు అజయ్‌టైలర్ రఘు, మిత్రులు న్యాయవాధి సూర్యజాన్సన్, విరామ ఉద్యోగి గొల్ల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా టిడిపి విజయోత్సవ వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు

**లేపాక్షి, జూన్ 9 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షితో పాటు గలిబిపల్లి, బయన్నపల్లి, బిసలమానేపల్లి, తదితర గ్రామాల్లో ఆదివారం తెలుగుదేశం పార్టీ విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన లేపాక్షిలో తెలుగుదేశం పార్టీ కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాత లేపాక్షిలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, సూర్యప్రకాష్, వెచ్చాం రవీంద్రనాథ్, కొండూరు ప్రభాకర్‌రెడ్డి, డైరీ శ్రీరామప్ప, చిన్నటబన్న, షెక్షావలి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాత లేపాక్షి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వారిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శనివారం అప్ప, రవి, చంద్ర, నరేష్, నాగరాజు, తిప్పారెడ్డి, లక్ష్మినారాయణ, రామాంజనప్పలతో పాటు పలువురు పాల్గొన్నారు. గలిబిపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం టిడిపి నాయకులు సిటి ఆంజనేయులు, నరసింహారెడ్డి, తదితరులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరించిన వెంటనే రాష్ట్ర అభివృద్ధికి శ్రీకారం చుడతారన్నారు. అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాల అమలు, వంద శాతం చేస్తారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నరేంద్రమోడితోనే దేశ భద్రత సాధ్యం



కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**లేపాక్షి, జూన్ 9 ప్రభాతవార్త**

భారతదేశం భద్రత నరేంద్రమోడితోనే సాధ్యమని బిజెపి నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. ఆదివారం భారత ప్రధానిగా నరేంద్రమోడి మూడవమారు బాధ్యతలు చేపడుతున్న సందర్బంగా లేపాక్షిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా మండల బిజెపి అధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ భారతదేశం అభివృద్ధి మోడీతోనే సాధ్యమన్నారు. దేశ భద్రత విషయంలో ప్రధానమంత్రి మోడి పలు సంస్కరణలు తీసుకరావడం జరిగిందన్నారు. మూడవసారి ప్రధానిగా బాధ్యతలు చేపడుతున్న నరేంద్రమోడి మరిన్ని సంస్కరణలు తీసుకొచ్చి భారతదేశం అభివృద్ధితో పాటు మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. జిల్లా యువమోర్చా అధ్యక్షులు రవితేజరెడ్డి, హిందూపురం పట్టణ అధ్యక్షులు కరణం నగేష్, చక్రపాణిరెడ్డి, చిలమత్తూరు మండల అధ్యక్షులు హరిప్రసాద్‌రెడ్డి, నాగభూషణ, ఎస్.మూర్తి, ఉపాధ్యక్షులు గిరి, గోపాల్, నగేష్, వెంకటేశప్ప, జిల్లా నాయకులు బాబుప్రసాద్, బిజెపి నాయకులు శంకర్, అమర్నాథ్, ప్రకాష్, సురేష్, ప్రతాప్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, నీరుగంటి అంజి, ఈశ్వర్, పవన్, చంద్రశేఖర్, రవిశంకర్, ఎర్రమంచి మారుతి, అభి, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం అదుపుతప్పి ఇద్దరు మృతి

**అమరాపురం, జూన్ 9 ప్రభాతవార్త**



పి.కె సంతోష్ గోవర్ధన్ (ఫైల్‌ఫోటో)

మండలంలోని మద్దనకుంట చెక్‌పోస్టు వద్ద దిచక్రవాహనం అదుపుతప్పి కిందపడిన సంఘటనలో అమరాపురం పట్టణం దక్షిణ గొల్లహట్టికి చెందిన ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. అమరాపురం దక్షిణగొల్లహట్టికి చెందిన పి.కె సంతోష్ (29), గోవర్ధన్ (32) అనే ఇరువురు యువకులు కర్ణాటక రాష్ట్రం లక్కనహల్లి గ్రామం నుండి అమరాపురంకు శనివారం రాత్రి ద్విచక్రవాహనంలో వస్తుండగా ప్రమాదవశాత్తు అదుపుతప్పి కిందపడిన సంఘటనలో సంతోష్ అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా తీవ్రగాయాలపాలై రోడ్డుపై పడివున్న గోవర్ధన్‌ను వాహనదారులు చూసి కుటుంబసభ్యులతో పాటు పోలీసులకు సమాచారం అందించడంతో తక్షణం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గోవర్ధన్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఎస్‌ఐ జనార్ధన్‌నాయుడు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇద్దరు మృతి చెందిన సమాచారం తెలుసుకున్న మాజీ జెడ్‌పిటిసి నరసింహమూర్తి, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు కెఎన్ఎం శివకుమార్‌యాదవ్‌లు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

## బిజెపి నాయకుల బైక్ ర్యాలీ



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

**రాయదుర్గం, జూన్ 09 ప్రభాతవార్త:**

కేంద్రంలో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థిగా బిజెపి తరుపున ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్రమోడి ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్బంగా పెద్ద ఎత్తున బిజెపి నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జింక వసుంధరదేవి ఆధ్వర్యంలో పట్టణంలో శాంతినగర్, వినాయకసర్కిల్, పాతబస్టాండ్, లక్ష్మిబజార్ వరకు బైక్ ర్యాలీ కొనసాగింది. అనంతరం టపాసులు పేల్చి, స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జింకా వసుంధరదేవి మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి నరేంద్ర మోడి అధికారం చేపట్టడంతో పాటు ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఆనందదాయకమన్నారు. నరేంద్రమోడి ఆధ్వర్యంలో దేశం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజలు మోడిపై పెట్టుకున్న నమ్మకంతోనే మూడోసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం విజయం సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు హీరోజీరావుతో పాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావుకు నివాళులు అర్పించిన పాత్రికేయులు

**చెన్నేకొత్తపల్లి, జూన్ 9 ప్రభాతవార్త**

పత్రికా రంగాన్ని గ్రామీణులకు సైతం పత్రికను అందుబాటులో ఉంచి గ్రామీణ ప్రాంతాల వారిని చైతన్య పరుస్తూ వచ్చిన ఈనాడు పత్రిక అధినేత రామోజీరావు మృతి సభ్య సమాజానికి తీరని లోటని చెన్నేకొత్తపల్లి మండల, పాత్రికేయులు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని, ఎంఆర్‌సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన రామోజీరావు చిర్తపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పత్రికాధిపతిగా దర్శక నిర్మాతగా వాణిజ్య రంగాల్లో వేలాది మందికి ఉపాధి కల్పించిన రామోజీరావు మరణం పత్రిక రంగానికి తీరని లోటు అని వారు పేర్కొన్నారు.

## పేద ప్రజలకు వైద్య సేవలు అందించడమే మా లక్ష్యం



సన్మానిస్తున్న దృశ్యం

**ధర్మవరం రూరల్, జూన్ 9 ప్రభాతవార్త**

పట్టణ గ్రామీణ ప్రాంతాలలో గల ప్రజలకు ఉచిత వైద్య సేవలు చేయడమే మా రోటరీ క్లబ్ లక్ష్యము అని క్యాంపు నిర్వహకులు, ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి, కార్యదర్శి నాగభూషణ, కోశాధికారి సుదర్శన్ గుప్తా, క్యాంపు చైర్మన్ కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ శిబిరం రోటరీ క్లబ్-ధర్మవరం, శంకరా కంటి ఆసుపత్రి-బెంగుళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీ సత్యసాయి జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరానికి దాతలుగా కీ.శే.మామిళ్ల వెంకట రమణమ్మ జ్ఞాపకార్థం, మామిళ్ల రంగనాయకులు వారి కుటుంబ సభ్యులు-శ్రీచైడేశ్వరి దేవి సిల్క్స్ ధర్మవరం వారు నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ శిబిరంలో 170 మంది కంటి రోగులు పాల్గొనగా ఇందులో 117 మంది కంటి ఆపరేషన్‌కు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. వీరందరికీ ఉచిత రవాణాతోపాటు ఉచిత ఆపరేషన్లు, ఉచిత కంటి అద్దాలు కూడా పంపినీ చేయడంజరుగుతుందని తెలిపారు. అదే విధంగా కంటి నిపుణులు సలమాలతో కళ్లల్లో ఉచిత లెన్స్ కూడా అమర్చబడునని తెలిపారు. ఈ సంవత్సరం దాదాపు 1700 మందికిపైగా శిభిరాలను నిర్వహించి కంటి శస్త్ర చికిత్స నిర్వహించడం జరిగిందని తెలిపారు. సీనియర్ రో టరీ క్లబ్ సభ్యులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ.. 1994 నుంచి ఇప్పటి వరకు దాదాపుగా 34వేల మందికిపైగా ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. దాత మామిళ్ల రంగనాయకులు మాట్లాడుతూ.. శిభిరమునకు వచ్చిన వారందరికీ డాక్టర్ల యొక్క సూచనలు సలహాలు తప్పక పాటించాలని తెలిపారు. ఇటువంటి శిభిరాల సమాచారాన్ని తమ తమ గ్రామాలలో పట్టణాలలో అందరికీ తెలియజేసి కంటి వెలుగును ప్రసాదించేలా సహకారం అందించాలని తెలిపారు. ఈ క్యాంపునకు క్యాంపు చైర్మన్ కృష్ణమూర్తి నిర్వహించి, రోగులకు తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కంటిపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి డాక్టర్ సౌరవ్ పాటిల్, డాక్టర్ సర్జన్ జైన్ వారు వివరించారు. అంతేకాకుండా ప్రత్యేకంగా ఈ శిభిరంలో రెటీనా పరీక్షలు కూడా నిర్వహించడం జరిగింది. దీని ద్వారా కంటి చూపు యొక్క నాణ్యత వెంటనే కనుగొనే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం దాతలు, శంకర కంటి ఆసుపత్రి డాక్టర్లు, కోఆర్డినేటర్లను ఘనంగా శాలువాతో రోటరీ క్లబ్‌వారు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సోలిగాళ్ల వెంకటేశులు, సత్రశాల ప్రసన్న కుమార్, బివి చలం, శివయ్య, కొండయ్య, శంకర కంటి ఆసుపత్రి -బెంగళూరు కోఆర్డినేటర్ శివ ప్రకాష్, రామిరెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మారుతి ప్రసాద్ పుట్టిన రోజు వేడుకలు



రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో మారుతి ప్రసాద్

**రామగిరి, జూన్ 9 ప్రభాతవార్త**

మాజీ మంత్రి, ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ముఖ్య అనుచరుడు రామగిరి మండలం ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం ఆయన పరిటాల సునీత సమక్షంలో కేక్‌కట్ చేసి ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్‌నాయుడు, మాజీ ఎంపిపి పరంధామ యాదవ్, మాజీ సర్పంచు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు తెలుగు దేశం పార్టీ కురుబ సభ్యులు ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకని ఘనంగా నిర్వహించడం జరిగింది.

## చంద్రబాబు ముఖ్యమంత్రి అయినందుకు ద్విచక్ర వాహనంలో ధర్మస్థలానికి

**అగళి, జూన్ 9 ప్రభాతవార్త**



ధర్మస్థలానికి వెళ్తున్న యువకుడు

ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు గెలిస్తే కర్ణాటక రాష్ట్రంలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మస్థలానికి వెళ్లి మొక్కులు తీర్చుకుంటానని మొక్కుకున్న హుళ్లేకెర గ్రామ వాసి బూతరాజు ఆ మొక్కు తీర్చుకోవడానికి ద్విచక్ర వాహనానికి ధర్మస్థలానికివెళ్లాడు. అదే విధంగా ఇరిగేపల్లికి చెందిన మల్లేష్‌అనే వ్యక్తికూడా చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని ద్విచక్ర వాహనంలో ధర్మస్థలానికి వెళ్లారు. కష్ట కాలంలో రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే విజనరీ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి అయితే బాగుంటుందని, తాము శ్రీ మంజునాథస్వామికి మొక్కు ఉన్నామని, ఆ మొక్కులు తీర్చుకోవడానికి ధర్మస్థలానికి వెళ్లినట్లు తెలిపారు.

## ఆర్డిటి సహకారంతో ఉన్నత విద్యకు ఎంపిక

**అగళి, జూన్ 9 ప్రభాతవార్త**



భూమిక

మండల పరిధిలోని మధూడి ఉన్నత పాఠశాలకు చెందిన భూమిక ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఉన్నత విద్యచదువుకోవడానికి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసేగౌడ్, ఉపాధ్యాయులు తిమ్మప్ప, ప్రభులు తెలిపారు. వెనుకబడిన ప్రాంతమైన అగళి మండలంలో 10వ తరగతి పరీక్షల్లో ఆర్డిటి నిర్వహించే పరీక్షలో అధిక మార్కులు సాధించే విద్యార్థులకు ఆర్డిటి ఆర్థిక సాయంతో ఉన్నత చదువులు చదివిస్తోంది. అందులో భాగంగా భూమిక ఇటీవల నిర్వహించిన పరీక్షలో ఐఐటి, జెఈఈ పరీక్షలో క్వాలిఫై అయింది. భూమిక తండ్రి మంజునాథ్ కొమరేపల్లి గ్రామం, మంచి మార్కులు సాధించి ఉన్నత విద్యకు ఆర్డిటి సహకారంతో వెళ్తున్న విద్యార్థినికి శుభాకాంక్షలు తెలపడంతోపాటు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

**అమరాపురం, జూన్ 9 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో నివాసం వుంటున్న దక్షిణగొల్లహట్టికి చెందిన గోవర్ధన్ (28), అదే గ్రామానికి చెందిన సంతోష్ (28) ఇరువురు కలిసి ద్విచక్రవాహనంలో కర్ణాటకలోని లక్కనపల్లి గ్రామం నుండి అమరాపురంకు వస్తుండగా ప్రమాదశాత్తు ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తాపడడంతో సంతోష్ అక్కడికక్కడే మృతి చెందగా గోవర్ధన్ కొన ఊపిరితో మడకశిర ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడన్న విషయం తెలుసుకున్న మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజులు ఆ కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం అందచేశారు. తెలుగుదేశం పార్టీ ఆ కుటుంబాలకు అండగా వుంటుందని ఫోన్ ద్వారా ఇరు కుటుంబాలకు ధైర్యాన్ని చెప్పారు. మృతదేహాలను తెలుగుదేశం పార్టీ మాజీ జెడ్‌పిటిసి నరసింహమూర్తి, మండల కన్వీనర్ గణేష్, బిసి రాష్ట్ర సాధికారిక కమిటీ సభ్యుడు మంజునాథ్, నియోజకవర్గం ఎస్‌సి సెల్ అధ్యక్షుడు జయకుమార్, తెలుగుయువత మండల అధ్యక్షులు నాగరాజు, సోషల్ మీడియా రాష్ట్ర కో ఆర్డినేటర్ శివరాజుయాదవ్, స్థానిక నాయకులు పరిశీలించారు.

## ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం



సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు.

**కొత్తచెరువు జూన్ 09 ప్రభాతవార్త**

రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అలాగే ప్రభుత్వ విద్యారంగాన్ని ఉపాధ్యాయులందరూ సమీష్టిగా బాధ్యతతో కాపాడుకుందామని యుటిఎఫ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె నరేష్‌కుమార్ పేర్కొన్నారు.ఆదివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మధ్యందర కౌన్సిల్ సమావేశము నిర్వహిచారు.ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి అధ్యక్షత వహించాడు.ముఖ్యఅతిధిలుగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే సురేష్‌కుమార్ జిల్ల ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్ గౌరవాధ్యక్షులు భూతన్న సహధ్యక్షులు బాబు కోశాధికారి శ్రీనివాసులు తదితరులు హాజరైనారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ నూతన ప్రభుత్వ విద్యారంగంలో నెలకొన్న అనేక సమస్యలు పరిష్కరించాలని అందులో ముఖ్యంగా 117 జివో ను వెంటనే రద్దు చేయాలని 25 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను మెగా డిఎస్సి 2024 ద్వారా నియమించాలని కొరారు.మూడు,నాలుగు,ఐదు తరగతుల విలీనంను వెంటనే రద్దుచేయాలని 1998,2008 టీచర్లకు వెంటనే రెగ్యూలర్‌రైజ్ చేయాలని,సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలన్నారు.గుదిబండల మారిన అనేక యాప్‌లను రద్దుచేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ కార్యవర్గ సభ్యులతో ఆడిట్ కమిటీ సభ్యులు,యుటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుక్కల దాడికి గొర్రె పిల్లలు మృతి



కుక్కల దాడిలో మృతిచెందిన గొర్రెపిల్లలు.

**పుట్టపర్తి రూరల్ జూన్ 09 ప్రభాతవార్త**

కుక్కల దాడి చేసి నాలుగు గొర్రెపిల్లలు మృతిచెందిన ఘటన ఆదివారం ఉదయం వెలుగు చూసింది.మున్సిపాలిటీ పరిధిలోని పెద్దకమ్మవారిపల్లిలో ఈ ఘటన జరిగింది.బాధితుడు రామచంద్ర కథనం మేరకు ఇంటి పక్కనే దొడ్డిలో గొర్రెలను ఉంచేవాడినన్నారు.అయితే ఆదివారం ఉదయం ఊరకుక్కలు దాడి చేసి నాలుగు గొర్రెపిల్లలను చంపి వేశాయన్నారు.తాను నిరుపేదనని గొర్రెలు మేపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నా నన్నారు. సుమారు 25000 నష్టం జరిగిందన్నారు.ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం అందించాలని ఆ నిరుపేద రామచంద్ర కోరారు.ఎంతో జాగ్రత్తగా కాపాడుకుంటున్నా,ఈ దారుణం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశాడు.ఎప్పుడూ లేనిది ఈ రోజు కుక్కల దాడి చేయడం విచారకరమని గ్రామస్తులు పేర్కొన్నారు.

## మోడీ ప్రమాణ స్వీకారంతో కూటమి నాయకుల సంబరాలు



కేక్‌ను కట్ చేస్తున్న కూటమి నాయకులు.

**పుట్టపర్తి రూరల్ జూన్ 09 ప్రభాతవార్త**

దేశప్రధానమంత్రిగా నరేంద్రమోడి మూడవసారి ప్రమాణం చేస్తున్న సందర్బంగా ఎన్డీఏ కూటమి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం హనుమన్ సర్కిల్‌లో కేక్ కట్ చేసి పంచుకున్నారు.ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ వరుసగా మూడవసారి ప్రధానమంత్రిగా మోడి ప్రమాణ స్వీకారం చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు.టిడిపి నాయకులు మాట్లాడుతూ చిన్న భిన్నమైన ఏపి అభివృద్ధికి కేంద్ర సహాయం ఉంటుందని భావించే తమ అధినేత చంద్రబాబు పొత్తు పెట్టుకోవడం జరిగిందన్నారు. ఆంధ్రాలో కేంద్ర మంత్రులు ఉంటే నిధులు రాబట్టవచ్చున్నారు.ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు.కేంద్రం సహాయంతో విభజన హామీలుతో ఇతర హామీలు నెరవేర్చుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.అనంతరం వందలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొండమరాజు, జ్యోతిప్రసాద్,సునీల్ వైట్లా, రామాంజినేయులు, కత్తి రాజారెడ్డి, మాజిమున్సిపల్ చైర్మెన్‌లు పిసి గంగన్న,బెస్త చలపతి శ్రీరామ్‌రెడ్డి, లక్ష్మిపతి,సామకోటి ఆదినారాయణ,జనసేన అబ్దుల్లా పాల్గొన్నారు.

## కూటమి విజయోత్సవ ర్యాలీ



కేక్‌కట్ చేస్తున్న కూటమి నాయకులు

**బెలుగుప్ప, జూన్ 9 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో ఎన్టీఆర్ విగ్రహానికి కూటమి మండల నాయ కులు పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి, బాణాసంచాలు పేల్చి ఒకరికొకరు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల కన్వీనర్ వన్నూరుస్వామి మాట్లాడుతూ.. నరేంద్రమోదీ 3వ సారి ప్రధానమంత్రి అవడం వల్ల ప్రమాణ స్వీకారానికి మండలంలోని బిజెపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. అందులో భాగంగా జనసేన మండల అధ్యక్షులు కాశిం శెట్టి సుధీర్ మాట్లాడుతూ.. కూటమి ఏర్పడటం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధి పనులు, చదువుకున్న వారికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికికూడా రాజధాని ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు మల్లికార్జున, పెద తిప్పయ్య, త్రివేది నాయుడు, బిజెపి నాయకులు మనోహర, సుంకప్ప, ఎరిస్వామి, సౌభాగ్య పాల్గొన్నారు.

## సింగల్‌విండో అధ్యక్ష పదవికి రామాంజినేయులు రాజీనామ

**బ్రహ్మసముద్రం జూన్ 09 ప్రభాతవార్త,**

భైరవానితిప్ప సహకార బ్యాంక్ అధ్యక్షునిగావున్న నాగిరెడ్డిపల్లి యూ రామాంజినేయులు తన పదవికి రాజీనామచేశారు.ఆదివారం తన రాజీనామలేకను ఉన్నతాదికారులకు పంపి తన రాజీనామాను స్వాకరించాలని తెలిపారు.తనతోపాటు ఇద్దరు మెంబర్‌లు రాజీనామ చేసినట్టు తెలిపారు.

03ATP09_03ATP09.qxd 09-06-2024 PM 11:28 Page 1



## నరేంద్రమోదీ మూడోసారి ప్రదానిగా ప్రమాణస్వీకారం

### - కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న ఎన్‌డియే కూటమి నాయకులు

నంబులపూలకుంట, జూన్ 9, ప్రభాతవార్త:

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ మూడో సారి దేశ ప్రదానిగా ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా బీజేపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురం దేశ్వరీ, జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్‌శేఖర్ ఆదేశాల మేరకు బీజేపి మండల అధ్యక్షులు కస్సెట్టి రామ్మోహన్, బిజేపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ కార్యవర్గ సభ్యులు షేక్‌బాబ్‌జాన్ ఆద ర్యంలో ఆదివారం మండల కేంద్రంలో భారీ కేక్‌ను కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్‌డిఏ కూటమి నాయకులను ఆహ్వానించి వారి సమక్షంలో కేక్ కట్ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రదాని నరే ంద్ర మోదీ భారతదేశానికి చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను నెమరువేసుకున్నారు. అలాగే మూడో సారి కూడా ప్రదాన మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి భారతదేశాన్ని మరింత అభివృద్ధి బాటలో వేస్తారనీ, భారతదేశానికి మంచి పేరు, ప్రతిష్టలు తీసుకురావాలని కోరు కుంటూ మోదీకి మంచి శక్తిని ప్రసాదించాలని దేవుడిని కోరు కుంటూ హృదయపూర్వక శుభా కాంక్షలు తెలియజేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్ర మంలో సత్యసాయి జిల్లా మైనా ర్టీ జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్, జిల్లా కిసాన్ మోర్చా ప్రదాన కార్యదర్శి సమీ వుల్లా, టిడిపి మండల కన్వీనర్ చంద్రశేఖర్‌నాయుడు, దండే రవి, హరి, పాలగిరి మౌలా, హనుమంత్‌రెడ్డి, కది రెడ్డి, ఫయాజ్, జనసేన నాయకులు వెంకటేష్, బిజేపి నాయకులు కెవి రమణ, రాఘవరెడ్డి, మోహన్‌రెడ్డి, నరసింహారెడ్డి, వెంకటనర్సు, రవి, చలపతి, నేంద్రమోదీ అభిమానులు, బీజేపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.



మండలంలో సంబరాలు చేసుకుంటున్న బిజెపి నాయకులు

## నరేంద్రమోదీ మూడోసారి ప్రదానమంత్రిగా ప్రమాణస్వీకారం

### - సంబరాలు చేసుకుంటున్న బీజేపి నాయకులు



కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న బీజేపి నాయకులు

తనకల్లు, జూన్ 9, ప్రభాతవార్త:

భారతదేశ ప్రదానమంత్రి నరేంద్రమోదీ మూడో సారి ప్రదానిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా తనకల్లు మండలంలోని బీజేపి నాయ కులు, కార్యకర్తలు కేక్‌లు కట్ చేసి సంబరాలు జరుపుకు ంటు న్నారు. ఈ సందర్భంగా ్య సాయి జిల్లా ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు హానాపురం చంటీ మాట్లాడుతూ దేశంలో ఎన్నో సంస్కరణలు తెచ్చి చిట్టచివరి ప్రజా నీకానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందాయి కాబట్టే దేశ ప్రదాని నరేంద్ర మోదీని మరోసారి ప్రజలు దీవించారని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షులు రాజన్న ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ మోర్చా ఉపా ధ్యక్షులు బావా ఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు వేమనారాయణ, మాజీ ఎస్సి మోర్చా కార్యదర్శి నరేష్, లక్ష్మీనారాయాణ, సురే ంద్ర, బాలాజీ, జానకీ రామ్, భార్గవ, సేవా భారతి ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావుకు పాత్రికేయుల ఘన నివాళి



రామోజీరావు చిత్రపటానికి నివాళుల ర్పిస్తున్న పాత్రికేయులు, టిడిపి నాయకులు

నల్లచెరువు, జూన్ 9, ప్రభాతవార్త:

విభిన్న రంగాలలో అనేక మం దికి మార్గదర్శకుడిగా పిలిచే రామోజీరావు అనారో గ్యంతో శనివారం తెల్లవారుజా మున ఆసుపత్రిలో చికిత్స పొం దుతూ మరణించడం జరిగింది. ఈ సందర్భంగా నల్లచెరువు మండలంలోని పాత్రికేయులు, టిడిపి నాయకులు రామోజీరా వు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రామోజీ రావు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు ప్రపంచానికి తెలుగుదనాన్ని తెలియజెప్పిన వారు, తన ఫిలింసిటీ ద్వారా తెలుగువారి గౌరవాన్ని పెంచిన ఆయన లోటు తీరదని నల్లచెరువు మండల మాజీ ఎంపిపి మాబుసాహెబ్ పేర్కొన్నారు. అనంతరం రామోజీరావు చిత్రపటానికి పాత్రి కేయుల సంఘం అధ్యక్షులు ఆంజినేయులు, ఈనాడు పాత్రికేయులు రఘు నాథ్, జనశక్తి పాత్రికేయులు శ్రీనివాసులు, ఎలక్ట్రానిక్ మీడియా షాకీర్, జిల్లా భాషా, తెదేపా కార్యకర్తలు రామచంద్ర పులి, సతీష్‌కుమార్, మళ్ళీ, గుత్తా ప్రసాద్, అమర్‌నాథ్‌రెడ్డి, ప్రజలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## గంగమ్మతల్లికి మొక్కుబడులు తీర్చుకున్న టిడిపి నాయకులు నాగేంద్రప్రసాద్



గంగమ్మతల్లికి మొక్కుబడులు తీర్చుకుంటున్న టిడిపి నాయకులు

తనకల్లు, జూన్ 9, ప్రభాతవార్త:

సార్వత్రిక ఎన్నికల్లో కందికుంట వెంకటప్రసాద్ ఎమ్మె ల్యే గా గెలవాలని, టిడిపి పార్టీ అధి కారంలోకి వచ్చి చంద్ర బాబు నాయుడు సియం అవ్వాలని మండల టిడిపి ప్రదాన కార్యదర్శి నాగేంద్రప్రసాద్ ఊరి గ్రామ దేవత గంగమ్మతల్లికి మొ క్కుకోవడం జరిగింది. జూ న్ 4న విడుదలైన ఎన్నికల ఫలి తాలలో కందికుంట వెంకట ప్రసాద్ ఎమ్మె ల్యే గా ఘనవి జయం సాధించి, టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబా బు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడంతో గంగమ్మతల్లికి బోనాలుపట్టి, 101 టెం కాయలు, కోళ్ళు, పొట్టేళ్ళు కొట్టి మొక్కుబడులు తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేశాయివిధుశేఖర్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, హరినాథ్‌రెడ్డి, ప్రదాన కార్యదర్శి కుంచే నాగేంద్రప్రసాద్, మునెప్ప, వెంకట ప్ప, వేమనారాయణప్ప, సూర్యనారాయణ, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ ప్రమాణస్వీకారం

### - బీజేపి, ఎన్‌డిఏ కూటమి నాయకులు సంబరాలు



బాణా సంచా కాల్చుతూ సంబరాలు జరుపు కుంటున్న టిడిపి, బీజేపి నాయకులు

నల్లచెరువు, జూన్ 9, ప్రభాతవార్త:

భారతదేశ ప్రధానమంత్రిగా మూడోసారి ప్రమాణస్వీకారం సందర్భంగా నల్లచెరువు మండ ల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ కూడలి నందు మండల బీజేపి, టిడిపి నాయకులు బాణాసంచా పేల్చుతూ, కేక్ కట్ చేసి సంబ రాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ భారతదేశ ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే అభివృద్ధి పథంలో ముందుంటుందని కొనియాడారు. ఆంధ్రపదేశ్‌కు ప్రత్యే క హోదా కల్పించి మరి న్ని పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాబు సాహెబ్, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి జరిపిటి శంకర, మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఇబ్రహీం, టిడిపి నాయకులు మాజీ సురేష్‌నాయుడు, కరుణాకర్‌నాయుడు, సతీష్‌నాయుడు, అల్లాబక్షు, అమర, రమణ, వేణు, కుళ్ళాయప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు కమల, వేమనారాయణ, కోశాధికారి సోమె వెంకటరమణ, సీనియర్ నాయకులు రవికుమార్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు బాధితుల పక్షమా లేక బాధ్యుల పక్షమా..?!

### -టీడీపీ వజ్రకరూరు మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ వజ్రకరూరు మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్, తదితరులు

ఉరవకొండ, జూన్ 9 ప్రభాతవార్త

పోలీసులు బాధితుల పక్షమో లేక బాధ్యుల పక్షమో అర్థంకాని పరిస్థితులు నెలకొన్నాయని వైఎస్సార్‌సీపీ దాడులను అడ్డుకోవడంలో పోలీసులు ఘోరంగా విఫలమయ్యారని తెలుగుదేశం పార్టీ వజ్రకరూరు మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్ విమర్శించారు. ఉరవకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెంకటాంపల్లి చిన్నతండాకు చెందిన టీడీపీ నాయకులు తులసినాయక్ తదితరులపై జరిగిన దాడిపై బాధితుడు వజ్రకరూరు పోలీసులకు పిర్యాదు చేస్తే ఎస్ఐ స్పందించి ఏఎస్ఐ, ఒక కానిస్టేబుల్‌ను గ్రామానికి పంపితే వారు పందికుంట దగ్గర వరకు వెళ్లి ఎవరిదో ఫోన్ రావడంతో గ్రామానికి వెళ్లకుండా మీరు ఊరికెళ్లి ఇండ్లలోని పడుకోండని పొద్దున్నే తాము వస్తామని బాధితులకు చెప్పి తిరిగి వెళ్లిపోయారన్నారు. దీంతో బాధితులు ఊళ్లోకి వెళ్లగా వైఎస్సార్‌సీపీ వారు కాపుకాచి ఇనుపరాడ్లు, కత్తులతో దాడిచేసి సురేష్‌నాయక్, తులసినాయక్, జ్యోతిబాయి, రమేష్‌నాయక్, లక్ష్మనాయక్ తదితరులను గాయపరిచారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వీరు తెలుగుదేశం పార్టీ కోసం చురుగ్గా పనిచేసినందుకే ఈ దాడి జరిగిందన్నారు. బాధితులు కంప్లయింట్ చేస్తే ఇలా కాదు మేము చెప్పినట్లు కంప్లయింట్ రాయాలని పోలీసులు ఒత్తిడి తెస్తున్నారన్నారు. పోలీసులు బాధితులకు రక్షణ కల్పించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నూతేటి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు ప్యాపిలి నాగేంద్ర, సుధాకర్, ఎర్రిస్వామి, బాలా తదితరులతోపాటు బాధితులు పాల్గొన్నారు.

## రామోజీరావు మరణం తీరని లోటు



రామోజీరావు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న తేదేపా నాయకులు

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 9 ప్రభాతవార్త

రామోజీరావు మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలుగు పత్రికా రంగానికి దశాబ్దాలుగా ఆయన ఎనలేని సేవలందించారని ఆయన మృతి తీరని లోటని పట్టణ పల్లె ప్రజలు రామోజీరావు అభిమానులు టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఆదివారం కళ్యాణదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతి పల్లె మండల పట్టణ వార్డులలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ప్రజలు రామోజీ అభిమానులు మాట్లాడుతూ.. పత్రికా రంగంలో దశాబ్దాలుగా ఎనలేని సేవలు అందించిన గొప్ప వ్యక్తి అని వారి సేవలను కొనియాడారు. గొప్ప సేవలు అందించిన ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. రామోజీరావు కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# కర్ణాటక వార్తలు

## మోదీ కెబినెట్లోకి కర్ణాటక నుంచి అయిదుగురు చేరిక :





నిర్మలాసీతారామన్, ప్రహ్లాద్ జోషి, శోభా కరంద్లాజె,




వి.సోమణ్ణ, హెచ్‌డి.కుమారస్వామి.

బెంగళూరు, జూన్ 9,ప్రభాతవార్త ప్రతినిధి : కేంద్రంలో మోదీ నాయ కత్వంలో కొత్త మంత్రి వర్గం ఆదివారం ప్రమాణ స్వీకారం చేసిం ది. కర్ణాటక నుంచి అయిదు గురికి మోదీ కెబినెట్లో చోటు లభించిం ది.ధా ర్వాఢ ఎంపీ ప్రహ్లాద్ జోషి, బెంగళూరు ఉత్తర శోభాకరంద్లాజె,తుమకూరు వి.సోమణ్ణ,మండ్య హెచ్‌డి.కుమారస్వామి కాగా రాజ్యసభ సభ్యురాలు కర్ణాటక నుంచి నిర్మలా సీతారామన్‌కు చోటు కల్పించారు.ఈ అయిదుగురి ఎంపిక ద్వారా కర్ణాటకలో బిజెపి తరపున ఇరువురు బ్రాహ్మణ అభ్యర్థులు,ఒక లింగాయత్,ఇరువురు ఒక్కలిగ సముదాయం వారికి మంత్రి వర్గంలో చోటు లభించింది.మాజీ సిఎం యడ్యూరప్ప అండ్ సన్స్ బలగంలో ఈసారి శివమొగ్గ ఎంపీ బివై.రాఘ వేంద్రకు చోటు లభిస్తుందని అంతా అనుకున్న సమయంలో ఆయనకు బదులు బెంగళూరు నార్త్ నుంచి శోభా కరంద్లాజెను యడ్యూరప్ప కోటాలో మంత్రిగా తీసుకోవటంతో రాఘవేంద్రక అవకాశం లభించలేదు.కాగా లింగాయత కోటాలో మాజీ సిఎం బసవరాజబొమ్మాయికు కేంద్రకెబినెట్లో స్థానం లబిస్తుందని అనుకుంటే ఆయనకు బదులు తుమకూరు నుంచి వి.సోమణ్ణకు కేంద్ర కెబినెట్లో తొలిసారిగా అవకాశం కల్పించారు.ఈయన అమిత్‌షా కేండిడేట్‌గా ఉన్నందు వలనే ఈసారి సులభం గా మంత్రి పదవీ దక్కింది.దీని ద్వారా కర్ణాటకలో లింగాయత సముదాయం ఛాంపీయన్‌గా ఫోకస్‌లో ఉన్న యడ్యూరప్పకు బదులుగా మరో బలమైన లింగాయత నాయకుడి ఎంపికలో కేంద్ర బిజెపి కన్నేసి సోమణ్ణపై ఫోకస్ పెట్టింది.దీని ద్వారా కర్ణాటక బిజెపిని యడ్యూరప్ప అండ్ సన్స్ పార్టీగా మారకుండా బిజెపి అధిష్టానం జాగ్రత్తలు వహించినట్లు స్పష్టం అవుతో ంది.దళపతి కుమారస్వామికి కేంద్ర కెబినెట్లో స్థానం కల్పించటం ద్వారా దక్షిణ కర్ణాటక పాత మైసూరు ప్రాంతంలో ఒక్కలిగ సముదాయంను తమ గుప్పిట్లోకి తీసుకున్నట్లు బిజెపి కర్ణాటకకు స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది.

## కర్ణాటకలో ఉత్తర దక్షిణప్రాంతాల లింగాయతులు కలసికట్టుగా పనిచేయాలి : మంత్రి ఎంబి.పాటిల్



బసవజయంతి కార్యక్రమంలో బసవేశ్వరుడి విగ్రహానికి పూలుచల్లి గౌరవం సమర్పిస్తున్న మంత్రి ఎంబి.పాటిల్.

మైసూరు, జూన్9, ప్రభాతవార్తప్రతినిధి : కర్ణాటకలో ఇన్నాళ్లు ఉత్తర కర్ణాటక దక్షిణ కర్ణాటక విభాగాలుగా పనిచేస్తున్న లింగాయత సముదాయం ఏకమై తన హక్కుల కోసం ఉమ్మడి పోరాటం చేయాల్సిన సమయం ఆసన్న మైందని రాష్ట్ర భారీ పరిశ్రమలశాఖ మంత్రి ఎంబి. పాటిల్ చెప్పారు.ఆయన ఆదివా రం మైసూరులో అఖిలభారత లింగాయత మమాసభ కర్ణాటక వీరశైవ మహాసభ సంయుక్తంగా నిర్వహించిన బసవజయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.లింగాయతులు ఏకమైతే తప్పా మన హక్కులను సాధించవచ్చని తెలిపారు.ఇన్నాళ్ల లింగాయతులు వీరశైవ సము దాయాలు వేర్వేరుగా ఉన్నాయి.ఈ రెండు ఏకమైతే ఏశక్తి కూడా తమను ఎదిరించలేవని స్పష్టం చేశారు.లింగాయత ఉప కులాలను కూడా ఏకం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.బసవేశ్వరుడు 11వ శతాబ్దంలోనే బీదర్‌లోని కళ్యాణ కర్ణాటక సామ్రాజ్యంలో అన్నికులాలు ఏకం చేసి లింగా యత సముదాయానికి రూపకల్పన చేశారని చెప్పారు.బసవేశ్వరుడి వచనా లను కన్నడికరించటం ద్వారా ఫ.గు.హళకట్టి 700మంది వచన కారులను వెలుగులోనికి తెచ్చారని గుర్తు చేశారు.కర్ణాటక కాంగ్రెస్ సర్కారు జగజ్యోతి బసవేశ్వరుడిని కర్ణాటక సాంస్కృతిక రాయభారిగా ప్రకటించి లింగాయత సముదాయానికి సేవ అందించిందని చెప్పారు.మన సముదాయం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ సర్కారుకు అందరూ మద్దతు ఇవ్వాలని మనవి చేశారు.కార్యక్రమంలో సుత్తూరు శివరాత్రీశ్వర మఠాధిపతి శివరాత్రి దేశికేం ద్రస్వామి,మంత్రులు డాక్టర్ హెచ్‌సి.మహదేవప్ప,కె.వెంకటేష్ పలువురు ఎంఎల్ఏలు పాల్గొన్నారు.


## బెంగళూరు స్మృతి శ్రీధర్ భరతనాట్య ఆరంగేట్రం



భరతనాట్య ప్రదర్శన ఇస్తున్న స్మృతి శ్రీధర్.

బెంగళూరు,జూన్ 9,ప్రభాతవార్త ప్రతినిధి : బెంగళూరులోని నటనం ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్యాన్స్ సంస్థ ద్వారా భరతనాట్యం నేర్చుకున్న కళాకారిణి స్మృతి శ్రీధర్ ఇవాళ కోరమంగల లోని సత్యసాయి సంస్కృత సదన్‌లో భరతనాట్యం ఆర ంగేట్రం చేశారు.ఈ కార్యక్రమంలో మేల కోట యదుగిరి యతిరాజ మఠం స్వామి యదుగిరి యతిరాజ నారాయణ రామాను జీయర్ స్వామి తదితరులు పాల్గొ న్నారు. భరతనాట్యం నేర్పిన నటనం సంస్థ ముఖ్య స్తురాలు రక్షాకార్తిక్ పర్యవేక్షణలో ఆరంగేట్రం జరిగింది.

## కేంద్ర రాజకీయాల్లో కుమారస్వామి అధికృతంగా ఎంట్రీ : జనతాదళ్ పగ్గాలు నిఖిల్‌గౌడకు అప్పగింత :



దళపతి హెచ్‌డి.కుమారస్వామి.

బెంగళూరు,జూన్ 9,ప్రభాతవార్త ప్రతినిధి : కేంద్రంలోని బిజెపితో పొత్తుపెట్టుకుని ఎన్డీయే మిత్రపక్షంగా జెడిఎస్ నుంచి మండ్యసీటులో గెలుపొందిన దళపతి కుమారస్వామి ఆదివారం నుంచి అధికృతంగా కేంద్ర రాజకీయాల్లోకి ఎంట్రీ అయ్యారు.ఢిల్లీ పీఠంపై మూడోసారి మోదీ ప్రధానిగా ఉంటే ఆయన అనుంగు బలగంలో దళపతి కుమారస్వామి కేంద్రమంత్రిగా పనిచేయనున్నారు.గతంలో 1996లో మాజీ ప్రధాని దేవెగౌడ కర్ణాటకలో జనతాదళ్ పార్టీపేరిట 16సీట్లను గెలిచినపుడు కూడా కుమారస్వామి ఆనాడు తన తండ్రి నాయకత్వంలోని కేంద్ర సర్కారులో మంత్రిగా చేరలేదు. కర్ణాటకకు పరిమితం అయ్యారు.2024 సంవత్సరంలో మారిన రాజకీయ పరిణామాల్లో మండ్య ఎంపీగా కేంద్రంలోనికి అడుగుపెట్టిన కుమారస్వామి ఇకమీదట ఢిల్లీ నాయకుడిగా కేంద్రమంత్రిగా సేవలందిస్తారు.దీనిద్వార ఏడాది కిందట కర్ణాటక విధానసభ ఎన్నికల్లో ఘోరంగా ఓటమిపాలై 19సీట్లకు పరిమితమైన జెడిఎస్ ఇప్పుడు కేంద్ర సర్కారులో భాగస్వామిగా వెలుగుచూడనుంది.ఢిల్లీ నుంచి కుమారస్వామి చక్రం తిప్పనున్నారు. తాను కోరుకుంటునట్లు కేంద్ర వ్యవసాయశాఖ లభిస్తే ఈ పదవీ ద్వారా భారత రైతాంగానికి సందేశం ఇవ్వాలనే తపనలో కుమారస్వామి ఉన్నారు.ఈయనకు కేంద్రంలో వ్యవసాయశాఖ లభిస్తుందో వేచి చూడాలి.

## కర్ణాటకలో శక్తి పధకాన్ని కొనసాగిస్తాం : రవాణా మంత్రి రామలింగారెడ్డి




కర్ణాటక రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి.

బెంగళూరు,జూన్ 9,ప్రభాతవార్త ప్రతినిధి : కర్ణాటకలో ఎలాంటి కారణం చేత అయినా కూడా మహిళలు ఉచితంగా బసు ్రప్రయాణం కల్పించే శక్తి పధకా న్ని ఆపబో మని రవాణా శాఖ మంత్రి వి.రామలింగారెడ్డి చెప్పా రు. ఆయన ఆదివారం బెంగళూ రులో తనను కలుస ుకున్న విలేక రులతో మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికలు ముగిసిన వెంటనే కర్ణాటకలో కాంగ్రెస్ సర్కారు అయిదు గ్యారంటీ పధకాలను నిలిపివేస్తుందని ప్రతిపక్ష బిజెపి చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని కోరారు.పేదల కోసం అమలవుతున్న అయిదు గ్యారంటీ పధకాలను నిలపబోమని తేల్చి చెప్పారు. ఈ విషయంలో సర్కారు ఇప్పటికే తీర్మానం చేసిందని గుర్తు చేశారు.శక్తిపధకం ద్వారా రాష్ట్రంలో ఇప్పటివరకు 204కోట్ల మంది మహిళలు నిరుడు గతేడాది జూన్ నుంచి ఇప్పటివరకు ఉచితంగా ప్రయాణించారని చెప్పారు.సర్కారు వీటి బాబతుగా 2400కోట్ల రూపా యలను భరించిందని చెప్పారు.శక్తి పధకం ద్వారా కోట్లాదిమంది మహిళలు తమ దైనందిన జీవితాల్లో ఏదో పనులు చేసుకుంటూ ఉపాధి పొందుతు న్నారని చెప్పారు.మహిళల అండగా తమ సర్కారు నిలబడుతుందని స్పష్టీకరించారు.

## శివమొగ్గ జిల్లాలో బస్‌బోల్తా : 20మందికి గాయాలు :

శివమొగ్గ,జూన్9,ప్రభాతవార్త ప్రతినిధి : శివమొగ్గ జిల్లాలోని సాగర తాలూకా కేంద్రం నుంచి దక్షిణకన్నడ జిల్లా బెళ్తంగడికి వెళు తున్న ఒక ప్రవేట్ బస్సు సాగర తా లూకా ఆనందపుర వద్ద రోడ్డు మలు పువద్ద బోల్తా కొట్టి సైడు కాల్వ లోని కి పడిపోవటంతో ఇరవై మంది ప్ర యాణీకులకు గాయాలయ్యాయి. ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆదివారం ఉదయం సాగర తాలూకా కేంద్రం నుంచి బయలుదేరిన బస్సు నిండిన ప్ర యాణీకులతో బెళ్తంగడికి వెళుతుండగా వేగంతో వెళుతూ రోడ్డు మలుపు వద్ద అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈప్రమాదం సంభవించి నపుడు బస్సులో 55 మంది ప్రయాణీకులు ఉన్నారు.వారిలో ఇరవైమందికి గాయా లయ్యా యి.క్షతగాత్రులను ఆనందపుర సర్కారు ఆసుపత్రిలో చికిత్సకి తరలించారు.

## కేంద్రంలో కాంగ్రెస్ ప్రతిపక్షంగా పనిచేస్తుంది : డికె.శివకుమార్



ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గెను భేటిచేసిన కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్

ఢిల్లీ,జూన్9,ప్రభాతవార్త ప్రతినిధి : కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా పనిచేస్తుందని మాకు ఇపుడప్పుడే అధికారం లోనికి రావాలన్న ఆశ లేదని కర్ణాటక ఉపము ఖ్యమంత్రి ట్రబుల్‌షూటర్ డికె.శివ కుమార్ చెప్పారు.ఆయన ఆదివారం ఢిల్లీలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను, కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీను భేటిచేసిన తరువాత మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో జరిగిన అఖిలభా రత కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ కమిటి సమావేశంలో తాను సిఎం సిద్దరామ య్య పాల్గొన్నామని చెప్పారు.కర్ణాటక లో కాంగ్రెస్ పార్టీ అనుకున్నంత స్థాయిలో సీట్లు రాకపోవ టం గురించి చర్చలు జరిపా మని తెలిపారు. వచ్చే రోజుల్లో 28సీ ట్లులో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు తగిన వ్యూహాన్ని అమలు చేస్తామని తెలిపారు. అన్ని విధానసభ సెగ్మంట్లలో పార్టీను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ అభియాన్ అమలుచేస్తా మన్నారు. ఈసారి మోదీ కెబినెట్లోకి కర్ణాటక నుంచి వెళ్లే బిజెపి ఎంపీలు రాష్ట్ర సమస్యలపై పనిచేస్తే అదే చాల న్నారు.తాము బి జెపి వారినుంచి ఇంతకంటే ఏమీ ఆశించలేమని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా పనిచేస్తుందని చెప్పారు.ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతోందని తెలిపారు.

## భెళగావి జిల్లాలో నీటమునిగిన వంతెనపై ట్రాక్టర్ ప్రయాణం వరద నీటిలో కొట్టుకుపోయిన ట్రాక్టర్ : 11మంది రక్షణః

బెళగావి,జూన్9,ప్రభాతవార్త ప్రతినిధి :బెళగావి జిల్లాలో ఆదివారం సంభవించిన రోడ్డు ప్రమాదంలో కార్మికులతో నిండిఉన్న ట్రాక్టర్ ఘటప్రభ నది వరదల్లో చిక్కుకుని కొట్టుకుపోయింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బెళగావిజిల్లాలోని కులదగి గ్రామం వద్ద ఉన్న ఘటప్రభ నది వంతెన పై నుంచి వరదనీరు జోరుగా ప్రవహిస్తున్న కూడా ఒక ట్రాక్టర్ డ్రయివర్ మొండి ధైర్యంతో ట్రాక్టర్‌ను నడిపి వరద నీటిలో కొట్టుకుపోయాడు.ఈ సమ యంలో ట్రాక్టర్‌లో ప్రయాణీస్తున్న 12మంది వరద నీటిలో కొట్టుకుని పోతు ండగా వారిలో 11మంది ఎలాగోలా ఈతకొట్టి ఒడ్డుకు చేరుకున్నారు.ఒక కార్మి కుడు మాత్రం వరదనీటిలో మునిగిపోయాడు.అతగాడి జాడ లభించ లేదని పోలీసులు తెలిపారు.ఘటప్రభ నది పొందుపొర్లుతున్న సమయంలో ట్రాక్టర్ డ్రయివర్ ప్రమాదాన్ని లెక్కించకుండా వాహనాన్ని నడపటమే ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు.ఈమేరకు కేసు నమోదు అయ్యింది.

## కల్బుర్గి జిల్లాలో రోడ్డుప్రమాదం : ఒకరి మృతి : ఆరుగురికి గాయాలు



బోల్తా కొట్టిన బస్సు

కల్బుర్గి, జూన్ 9,ప్రభాతవార్త ప్రతినిధి : కల్బుర్గి జిల్లాలో ఆదివారం ఒక టెంపోలో కూలిప నులకు వెళుతున్న కార్మికు లు రోడ్డు ప్రమాదానికి గురై ఒకరు మృతిచెందగా ఆరుగురు గాయప డ్డారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు జిల్లాలోని కమలాపుర ప్రాంతంలోని తాపీ పని కార్మికులు ఒక టెంపోలో పొరుగున ఉన్న హుమనాబాద్‌కు వెళుతుండగా దారిలో అతివేగంతో వెళుతున్న టెంపో అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈప్రమాదంలో ఒక కార్మికుడు శివప్ప(35) అక్కడికక్కడె మృతి చెందగా మరో ఆరుగురు కార్మికులు గాయపడ్డారు.కూలిపనులను వెతుక్కుని పొరుగు జిల్లాకు వెళుతున్న కార్మికులు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు.కార్మికులను చికిత్స కోసం సమీపంలోని కమలాపుర ఆసుపత్రిలో చికిత్సకోసం చేర్చారు.

## లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటక 19మంత్రుల పేలవమైన సాధన :

### మంత్రుల పనితీరు పట్ల కాంగ్రెస్ అధిష్టానం అసంతృప్తి :

బెంగళూరు,జూన్9,ప్రభాతవార్త ప్రతినిధి : ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటకలో పాలకపక్షం కాంగ్రెస్ పార్టీ అనుకున్నంతగా పనిచేయక పోవటంతో 19మంది జిల్లా ఇంఛార్జ్ మంత్రుల పనితీరపట్ల కాంగ్రెస్ అధిష్టానం పెదవి విరిచింది.ఈ ఎన్నికల్లో కర్ణాటక నుంచి కనీసం 20సీట్లపై ఆశలు పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీకు అన్ని వనరులు అందుబాటులో ఉన్నా కూడా బిజెపికు గెలిచే అవకాశాలు ఇచ్చిన కాంగ్రెస్ మంత్రుల పనితీరును పరామర్శించేందుకు త్వరలో ఒక కమిటీ వేయనున్నట్లు సమాచారం అందింది.

గతంలో ఎస్ఎం.కృష్ణ సిఎంగా ఉన్నపుడు కాంగ్రెస్ అధిష్టానం ఆనాడు కూడా కర్ణాటక మంత్రుల పనితరును పరిశీలించేందుకు అంబికాసోని నాయకత్వంలో ఒక కమిటీని వేసిన విషయం విదితమే. మళ్లా 2024లో ఇలాంటి ఫలితాలు వెలువడిన దృష్ట్యా మంత్రుల పనితీరును స్క్రీనింద్ చేయనున్నారు. బెంగళూరుకు శుక్రవారం వచ్చిన రాహుల్‌గాంధీ కెపిసిసి కార్యాలయంలో మంత్రుల సభను నిర్వహించి టార్గెట్ చెప్పి వెళ్లారు.అయినా కూడా ఏఐసిసి వర్కింగ్ కమిటీ సమావేశం కర్ణాటక పరిణామాల పట్ల సీరియస్సుగా తీసుకుని మంత్రుల పనితీరును స్క్రీనింగ్ చేయనుంది.ఇది జరిగితే త్వరలోనే కర్ణాటక సిద్దరామయ్య మంత్రిమండలిలో మార్పులు జరగటం సంభవనీయమని చెబుతున్నారు.

## పవన్ కళ్యాణ్ గెలుపు చారిత్రాత్మకం

### - కూటమి అభ్యర్థుల గెలుపులో కాపులది పెద్దన్న పాత్ర

అనంతపురం కల్చరల్, జూన్ 9 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యేగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ విజయం ఓ చారిత్రాత్మకమని, ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపులో కాపులది పెద్దన్న పాత్ర పోషించారని బలిజ సామాజిక సీనియర్ నాయకులు పేరూరు శ్రీనివాసులు, జనసేన జిల్లా కార్యదర్శి కాశెట్టి సంజీవరాయుడు పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని వారి వ్యక్తిగత కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యంగా కాపు బలిజ, ఒంటరి, తెలగ కులాలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్నో ఏళ్ల నుంచి ముఖ్య భూమిక పోషిస్తున్నాయన్నారు. ఈ క్రమంలోనే జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సార్వత్రిక ఎన్నికల్లో కాపులు పెద్దన్న పాత్ర పోషించాలని కోరడంతో, రాష్ట్రంలో కాపులందరూ సంఘ టితమై ఈ ఎ న్నికల్లో శక్తివం చన లేకుండా కష్టపడి జనసేన, కూటమి అభ్యర్థులను గెలిపించార న్నారు. ఈ సందర్భంగా పిఠా పురం నుంచి అత్యధిక మెజా ర్టీతో ఎమ్మెల్యేగా గెలుపొ ందిన పవన్ కళ్యాణ్‌కు జిల్లా బలిజ కులస్తుల తరపున శుభాకా ంక్షలు తెలియజేస్తు న్నామన్నా రు. సమావే శంలో ఉమ్మడి అనంతపురం జిల్లా బలిజ కుల నాయకులు వెన్నెల కృష్ణ, జనసేన పార్టీ నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, జనసేన నాయకులు తోట ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బలిస జంఘం నేతలు

## ఘనంగా ఎస్టీయూ ఆవిర్భావ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 9 ప్రభాతవార్త

.స్టేట్ టీచర్ యూనియన్ 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం నగరంలోని ఎస్టీయూ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టియు జిల్లాప్రధాన కార్యదర్శిరామాంజినేయులు మాట్లాడుతూ.. స్వాతంత్రానికి పూర్వమే నిజాం ప్రభుత్వ కాలంలో ఏర్పడిన ఎస్టియు సంఘం ఉద్యమాలే ఊపిరిగా, ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయ ంగా, న్యాబద్ధమైన సమస్యల పోరాటాలలో ముందు ఉంటుందన్నారు. ఈ రోజు 78వ వసం తోత్స వాన్ని జరుపుకుంటున్న సందర్భంగా ఎస్టియు వ్యవస్థాపకులు వీణ విజయరామరాజు, మగ్దూం మొహిద్దీన్ సేవలను రద్దు చేసుకొని వారి సేవలను మరువలేనివన్నారు.

రాష్ట్ర నాయకులు సూర్యుడు, చంద్రశేఖర్ మాట్లాడుతూ.. నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలుపుతూ, ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని విజ ఒప్తి చేశారు. జిల్లా నాయకులు మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం 117, 128 జీవోలను రద్దు చేయాలని కోరా రు. ఈ కార్యక్ర మంలో ప్రధాన కార్యదర్శి సూర్యుడు, రాష్ట్ర కా ర్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు శివయ్య చారి, సురేష్‌కుమార్, పూర్వ అధ్య క్షులు రామన్న, గోవిందు, జిల్లా నాయకులు శ్రీనివాసులు, రాజశేఖర్, కిషోర్ కుమార్, రామకృష్ణ, విరుపాక్షి గౌడ్, కృష్ణమూర్తి నాయుడు, మల్లికార్జున, నాగభూషణం, వీరాంజినేయు లు, రామకృష్ణ, రామాం జినేయులు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు

## జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో నారాయణ విద్యార్థుల ప్రభంజనం

అనంతపురం న్యూటౌన్, జూన్ 9 ప్రభాతవార్త

ఆదివారం ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్-2024 ర్యాంకుల ఫలితాల్లో నారాయణ కళాశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటి చరిత్ర సృష్టించారు. ప్రతిష్టాత్మక ఐఐటిలలోని ఇంజినీరింగ్ కళాశాలలో చేరడానికి నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షలో జి.శశికిరణ్ 360 మార్కులకుగాను 234 మార్కులు, 65 శాతం పర్సెంటేజ్‌తో ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 982 రా ్యంకును సాధించారు. ఇప్పటిదాకా అనంతపురంలో చదివి ఏ విద్యా సంస్థ సాధించని ర్యాంకు ఈ సంవత్సరం సాధించడం వల్ల శశికిరణ్ చరిత్ర సృష్టించారు. అలాగే ఈ విద్యార్థి జేఈఈ మెయిన్‌లో ఓపెన్ క్యాటగిరిలో 1830, తెలంగాణ ఎంసెట్‌ల 437 ర్యాంకు సాధించాడు. విద్యార్థి ప్రతిభ, పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహం, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన, నారాయణ కరికులం వల్ల ఈ అత్యుత్తమ ర్యాంకు సాధించడానికి సాధ్యపడి ంది. అలాగే కళాశాలకు చెందిన పి.మేఘన 4124 ర్యాంకు, జి.మోహన్ ప్రదీప్ 4657 ర్యాంకు, అజయ్ కృష్ణారెడ్డి 5287, సిద్దార్థరెడ్డి 16145, ఆసిమ్‌ఖాన్ 17929 అఖిల భారత ర్యాంకులు సాధించగా, జి.దీపిక 2241, డి.స్తుతి ప్రశంసిని 3713, పి.రేణుక 4658 ప్రిపరేటరీ ర్యాంకులు సాధించి క్వాలిఫై అయ్యారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను, వారి తల్లిదండ్రులను బోధన చేసిన సిబ్బందికి అనంతపురం నారాయణ కళాశాల కోర్ డీన్ బికె. బద్రీనాథ్, డీన్ శ్రీనివాస్‌రెడ్డి, డీజి ఎం వెంకట రామిరెడ్డి, ప్రిన్సిపాల్‌లు రవిశంకర్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, హిమబిందు, శిఖామణి, లక్ష్మన్న, జయలక్ష్మి, బాలన్న, పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.



శశికిరణ్‌ను అభినందిస్తున్న డీన్ బద్రీనాథ్

## 14న ఆలూరుకోనలో వేలం పాట



శ్రీరంగనాథస్వామి

తాడిపత్రిరూరల్, జూన్ 9 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామి దేవస్థానం వద్ద వాహనాల పార్కింగ్ రుసుము వసూలు చేసుకునే హక్కుకు సంబంధించి ఈ నెల 14వతేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు దేవస్థానం ఆవరణలో వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ సుబ్రమణ్యం తెలిపారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ వేలంలో పాల్గొనే వారు 5 వేల రూపాయల డిపాజిట్ చెల్లించి పాల్గొనాలన్నారు. వేలం దక్కించుకున్న వారికి ఒక సంవత్సరం కాలపరిమితి మాత్రమే వుంటుందన్నారు. ఆసక్తిగల (హిందువులు మాత్రమే) వేలంలో పాల్గొనాలని ఆయన తెలియచేశారు.

## పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థికసాయం



ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, జూన్ 9 ప్రభాతవార్త

పక్షవాతంతో బాధపడుతున్న అబ్దుల్‌రజాక్ అనే వ్యక్తికి పట్ట ణంలోని యల్లనూరురోడ్డులో వున్న శ్రీవివేకానంద విద్యాని కేత న్‌లో ఉద్యోగ ఉపాధ్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివా రం 7,600 రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. రాయల చెరువు గ్రామానికి చెందిన అబ్దుల్ రజాక్ పక్షవాతంతో బాధపడుతూ కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్న తరుణంలో అతనికి ఈ ఆర్థిక సాయం అందచే యడం జరిగిందని సేవాసంస్థ వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయ సేవాసంస్థ అధ్యక్షులు కె.గురప్ప, కన్వీనర్ నారబోయిన శంకర్, కో కన్వీనర్ కరుణాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగభూషణం, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, లాయర్ కుమారస్వామి, మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, వివేకానందస్కూల్ హెడ్మాస్టర్ వెంకటయ్య, అబ్దుల్‌రజాక్, స్నేహితులు పురుషోత్తంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## అల్లీఫిరా నూరేళ్లు ఆరోగ్యంగాను,కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలి

### - ఎమ్మెల్యే పరిటాల సునీత,టిడిపి నాయకులు

అనంతపురం రూరల్, జూన్ 09 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గ నూర్‌బాష సాధికార ఫెడరేషన్ కమిటీ అధ్యక్షుడు అలీఫిరా నూరేళ్లు ఆరోగ్యంగాను,కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత,మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ,మాజీ జెడ్పీటిసి మేకల వేణుగోపాల్, టిడిపి నాయకులు పేర్కొన్నారు.నూర్‌బాష,దూదేకుల సంఘ సభ్యులు,టిడిపి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం అలీఫిరా జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే పరిటాల సునీత, టిడిపి మండల,స్థానిక నాయకులు, నూర్‌బాష,దూదేకుల సాధికార ఫెడరేషన్ కమిటీ సంఘ సభ్యులు కార్యకర్తలతో కలసి ఘనంగా నిర్వహించి అనంతరం వారు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గ నూర్‌బాష సాధి. కార ఫెడరేషన్ కమిటీ అధ్యక్షుడు అలీఫిరా జన్మదిన వేడుకలను అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ నూర్‌బాష దూదేకుల సంఘ సభ్యులు, టిడిపి నాయకులు ఘనంగా నిర్వహిస్తుకోవడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు అంజినేయులు, వెంకటరాముడు, ఈశ్వరయ్య, కుమార్‌బాబు, కుళ్ళాయి బాబు,శివ, ,కార్యకర్తలు, నూర్‌బాష దూదేకుల సంఘ సభ్యులు తదిత రులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత,టిడిపి నాయకులు

## మొహ్మద్ అబ్దుల్ రషీద్ సేవలు మరువలేనివి



మాట్లాడుతున్న నాయకులు

అనంతపురం న్యూటౌన్, జూన్ 9 ప్రభాతవార్త

ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోషియేషన్ (ఆల్ మేవా) వ్యవస్థాపక అధ్యక్షులు కీ.శే.మొహ్మద్ అబ్దుల్ రషీద్ మైనార్టీ ఉద్యోగ వర్గాలకు చేసిన సేవలు మ రువలేనివని ఉభయ జిల్లాల కోర్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం నగరం లోని ట్రెజరీ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఎం.ఏ. రషీద్ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మేవా నాయకులు షేక్షావలి, షారూఖ్ అహ్మద్‌లు మాట్లాడుతూ.. ఉభయ రాష్ట్రాల్లో ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోషియేషన్ బలోపేతానికి, మైనార్టీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో రషీద్ ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ మేవా నాయకులు ఫకృద్దీన్, ఎ.యం.బాషా, దౌలా, మహ్మద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్యదర్శిగా బొల్లే రాజశేఖర్ ఎన్నిక

### - ఎస్ఎఎ ఎపి రాష్ట్ర కార్యదర్శి

అనంతపురం న్యూటౌన్, జూన్ 9 ప్రభాతవార్త

ఎస్ఎఎ ఎపి (స్కూల్ అసిస్టెం ట్స్ అసోషియేషన్) రాష్ట్ర కార్య దర్శిగా బొల్లే రాజశేఖర్ మూడ వసారి ఎ న్నికయ్యారు. ఆదివారం తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంలో ఎన్నుకోవ డం జరిగి ంది. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి నూతన కార్య వర్గంను ఎన్నుకోవడం జరిగింది. తనపై నమ్మ కం ఉంచి మూడవసారి ఎన్నుకోవడం వల్ల సభ్యులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.



బొల్లే రాజశేఖర్

## వ్యక్తి ఆత్మహత్య

పుట్లూరు, జూన్ 9 ప్రభాతవార్త

మండలంలోని సంజీవపురం గ్రామానికి చెందిన ఉమ్మడి ముఖేష్‌కుమార్‌రెడ్డి (27) అనే వ్యక్తి యాసిడ్ సేవించి ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. వివరాలు ఇలా వున్నాయి. ముఖేష్‌కుమార్‌రెడ్డి అరటి కాయల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. అయితే గత మూడు సంవత్సరాల నుండి వ్యాపారంలో ఆర్థికంగా నష్టం రావడంతో బాధ ను భరించలేక బాత్రూం క్లీన్ చేసే యాసిడ్ సేవించాడు. బాధితున్ని అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి ఐదు సంవ త్సరాల క్రితం వివాహం కాగా నాలుగు సంవత్సరాల కుమారుడు వున్నాడు. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



మృతి చెందిన ఉమ్మడి ముఖేష్‌కుమార్‌రెడ్డి

## రామోజీరావు సేవలు చిరస్మరణీయం



రామోజీరావు చిత్రపటంనవద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అమడగూరు, జూన్ 9 ప్రభాతవార్త

రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు భారతదేశానికి ఒక దిశా నిర్దేశం చేసిన ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు విద్యార్థు లు, ప్రజలు, రాజకీయ నాయ కులు, ఇలా అన్ని రంగాల్లో చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని మండల పాత్రికే యు లు, తేదేపా నాయకులు, యువత పేర్కొన్నారు.

అమడగూ రులోని జెడ్పి ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివా రం రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. పాత్రికేయులు, తేదేపా శ్రేణులు, యువత వేర్వేరుగా రామో జీరావు చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామోజీరావు పత్రికా రంగంలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు విద్యారంగంలోనైతే నేమి మహిళలు, రాజకీయ, పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లో ఇలా అన్ని రంగాల్లో సాంకేతిక మార్పులకు అనుగు ణంగా అనేక మార్పులు తీసుకరావడం జరిగిందన్నారు. అదేవిధంగా కష్టకాలంలో నిరుపేదలకు చేయూత అందించడం ఆయన చేసిన సేవలను కొనియాడారు.

## ఎపిఎస్‌ఎపిఇఎ జిల్లా కార్యవర్గ సమావేశం



మాట్లాడుతున్న ఎపిఎస్‌ఎపిఇఎ జిల్లా కార్యవర్గం నేతలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 9 ప్రభాతవార్త

నగరంలోని ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్‌ఫిజికల్ ఎడ్యుకే షన్ అసోషియేషన్ జిల్లా కార్య వర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఎన్.కేశవమూర్తి అధ్యక్షతన జరిగి ంది. ముందుగా రాష్ట్రంలో, కేంద్ర ంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఎ ప్రభుత్వాలకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. 2024-25 అకడమిక్ క్యాలెండర్‌లో పాఠశాల క్రీడలు, వ్యాయామ విద్య ప్రాధాన్యత గురించి చర్చించడం జరిగింది. అదే విధంగా దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఇన్ సర్వీస్‌లో బిపిఇడి చేయుటకు ఓసి, బిసి ఉపాధ్యాయులకు అవకాశం కల్పించటంలో ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగే విధంగా ప్రయత్నం చేయటం. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసులు, రాష్ట్ర నాయకులు కె.నరసింహారెడ్డి, బి.ప్రభాకర్, జిల్లా నాయకులు పకీరప్ప, సునీత, రాజశేఖర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల సంబరాలు



మిఠాయలు పంచుకుంటున్న బిజెపి నాయకులు

పుట్లూరు, జూన్ 9 ప్రభాతవార్త

భారతదేశం ప్రధానమంత్రిగా మూడవసారి నరేంద్రమోడి ప్రమాణ స్వీకారం చేయడం పట్ల ఆదివారం మండల కేంద్రంలో బిజెపి శింగ నమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో సంబ రాలు జరుపుకున్నారు. ఈ సం దర్భంగా కుందు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ నరేంద్రమోడి దేశ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయడం భారతీయ జనతాపార్టీకి ఎంతో గర్వకారణమన్నారు.

40 సంవత్సరాలు రాజ కీయ జీవితంలో వున్నా కూడా ఏ ఒక్క అవనీతి మరక లేకుండా వున్న ఒకే ఒక వ్యక్తి ప్రధాని నరేంద్రమోడి అన్నారు. ఇంతవరకు దేశ చరిత్రలో వరుసగా ముఖ్యమంత్రి, ప్రధాన మం త్రిగా చేసిన వారు లేరన్నారు. ప్రధాని నరేంద్ర మోడి 2030 నాటికి భార తదేశాన్ని ప్రపంచంలో అగ్రగామి దేశంగా నిలప డం ఖాయమని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి, నరసింహారెడ్డి, ఎస్‌సి మోర్చా మండల అధ్యక్షులు రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి బి.రామాంజనేయరెడ్డి, మధు, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు తిరునగరి ఆంజనేయస్వామి, అనంత శివారెడ్డి, చెన్నారెడ్డి, భీమలింగేశ్వర్‌రెడ్డి, బండి రాజశేఖర్‌రెడ్డి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌లో సతీష్‌రెడ్డి ప్రతిభ



సతీష్‌రెడ్డికి మిఠాయిలు తినిపిస్తున్న తల్లిదండ్రులు, బంధువులు

అనంతపురం న్యూటౌన్, జూన్ 9 ప్రభాతవార్త

ఆదివారం విడుదల అయిన జేఈఈ అడ్వాన్స్ పరీక్ష ఫలితాల్లో బుకరసముద్రం మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన రైతు పి.లక్ష్మీనారాయణరెడ్డి కు మారుడు పి.సతీష్‌రెడ్డి 175వ ర్యాంకు (285 మార్కులు) సాధిం చి తన ప్రతిభను చాటారు. జేఈఈ మెయిన్స్ పరీక్షలో కూడా 99.99 శాతం పర్సంటేజ్‌తో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సంద ర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు, హర్షం వ్యక్తం చేస్తూ సతీష్‌రెడ్డికి మిఠాయిలు తినిపించి సంబరాలు చేసుకున్నారు.

## పరిటాల సునీత ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు

### - మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ,నాయకులు



మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి స్థలంను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

అనంతపురం రూరల్, జూన్ 09 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ సిండికేట్ నగర్‌లో ఎమ్మెల్యే పరిటాల సునీ త ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థలం కోను గోలుచే యడం జరిగిందని మండల కన్వీనర్ జింకా సూర్య నారాయణ,టిడిపి నాయకులు అలీ ఫరా, అంజినేయులు,ఓబిలేసు, కుళ్ళా యిబాబు, కుమార్‌బాబు,వెంకటరాముడు, ఈశ్వరయ్య,ఎర్రిస్వామి, శివ,సన్నకొండ,రామాంజి,కందికుట శివ,సురేంద్ర తెలిపారు.

ఈ సందర్భంగా జింకా సూర్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలో నివసించే ప్రజల ఆరోగ్య రక్షణ కోసం వారికి శుద్ధమైన తాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో సిండికేట్‌నగర్‌లో ఎమ్మెల్యే పరిటాల సునీత పేరు మీద ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు స్వంత ఖర్చు లతో ఒక సెంటు స్థలంను తీసుకో వడం జరిగిందని ఈ స్థలంలో త్వరలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మించి ప్రజలం దరికి ఉచితంగా తాగునీరు అందిం చడం జరుగుతుం దన్నారు.

## ఘనంగా నూర్‌బాష సాధికార ఫెడరేషన్ కమిటీ అధ్యక్షుడు అలీఫిరా జన్మదిన వేడుకలు

అనంతపురం రూరల్,జూన్09ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గ నూర్‌బాష సాధికార ఫెడరేషన్ కమిటీ అధ్యక్షుడు అలీఫిరా జన్మదిన వేడుకలు కుళ్ళాయిబాబు,నూర్‌బాష,దూదేకుల సంఘ సభ్యులు,టిడిపి నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం అలీఫిరా జన్మదిన వేడుకలను రూరల్ మండలం సిండికేట్‌నగర్‌లోని నూర్‌బాష,దూదేకుల సాధికార ఫెడరేషన్ కమిటీ సంఘ సభ్యులు టిడిపి నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించి అనంతరం వారు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గ నూర్‌బాష సాధికార ఫెడరేషన్ కమిటీ అధ్యక్షుడు అలీఫిరా జన్మదిన వేడుకలను అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ నూర్‌బాష దూదేకుల సంఘ సభ్యులు,టిడిపి నాయకులు ఘనంగా నిర్వహిస్తుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు, కార్యకర్తలు,నూర్‌బాష దూదేకుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరిటాల సునీతకు శుభా కాంక్షలు తెలిపిన ఎంఆర్‌పిఎస్ నేత రమణ



ఎమ్మెల్యే పరిటాల సునీతకు శుభాకాం క్షలు తెలుపుతున్న ఎంఆర్‌పిఎస్ రమణ.

అనంతపురం రూరల్ ,జూన్ 09 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధి ంచిన పరిటాల సునీతను ఆదివా రం పార్టీ కార్యాలయంలో ఏపి ఎంఆర్‌పిఎస్ రాయలసీమ జిల్లా లా అధ్యక్షులు రమణ మర్యా దపుర్వకంగా కలసి ఆమెకు పుష్ప గుచ్ఛాం అందజేసి శుభాకా ంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషి ఫలితంగానే పరిటాల సునీత భారీ విజయం సాధించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీతతో నియోజకర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈకార్యక్రమంలో నందకిషోర్, కుంటేన్న, నాగరాజు,మల్లికార్జున, చిట్టీపెద్దన్న,తిప్పేస్వామి,కొల్లప్ప,హరి, అలీ,రషీద్, ఓబులేసు,సోము తదితరులు పాల్గొన్నారు.